# చిట్టి పెళ్లి



రచన : శ్రీ ఎ. వి. సీతారామమూర్తి, బి.ఎస్.సి.

[మనుషులు దూరమైనంత మాత్రాన మమత, అభిమానం, జాలి, ఆప్యాయత దూరం కావు-

అభిమానం, ఆప్యాయతా స్థిరంగా చూపే ఒక్క వ్యక్తివుంటే చాలు ఆ జీవితం వృధాకాదు-

వివాహం స్త్రీ జీవితంలో పెద్ద మలుపు - ముందు ముందు ఎంత సుఖపడనీ - ఆ శుభ సమయమందు మాత్రం ఆత్మీయులైన వారికి బాధ తప్పదు.]

♦

అందిన శుభలేఖను ఆతృతగా విప్పి చూసాను అంతే!

ఎంతో ఆశ్చర్య పోయాను! రెండు మూడు మార్లు చదివాను. ఆ పేరుని! అందులోని విషయాలనీ. తల తిరుగుతున్నట్లనిపించింది. నాలో ఆనందం భాధ ఒక్కసారి కలిగాయి. ఎందుకో చెప్పలేను. హృదయం వింతగా స్పందిస్తోంది. లేఖ వంకకళ్లు రెప్పలువేయకుండా చూస్తున్నాయి. చిట్టి పెళ్లి! పద్దెనిమిదేళ్ల చిట్టికి పెళ్లి! చిట్టి అనే అమ్మాయికి పద్దెనిమిదవ యౌవనపు వయసులో పెళ్లి! బరువులు బాధ్యతలు మోయగల వ్యక్తిగా పరిగణింపబడింది చిట్టి. ఎవరో చిట్టి జీవితాన్ని పంచుకో దల్చుకున్నారు. ఎవరు? ఆయనెవరు? పేరుచూసాను. పేరులో ఏమంత గొప్పదనము కన్పించలేదు. చిట్టి పేరు ఎదో వ్రాసి ఉంది. ఆ అక్షరాల వెనుక అమాయకపు చిట్టి తొంగి చూస్తోంది. చిట్టి ఆమె ముద్దుపేరు. ఇంట్లో అందరూ అలాగే పిలుస్తారు. నాకు చిట్టి అన్నా, ఆమె ముద్దుపేరన్నా ఎంతో యిష్టం. నిజానికీ యిష్టం పుట్టుకతో కలువలేదు. మనిషితోపాటు, వయసుతోపాటు పెరగనూ లేదు. చిట్టి మా తమ్ముడు అక్క కూతురు. నాకు వరుసకు మేనకోడలు. ఇంచుమించు మా యిద్దరి వయస్సు ఒక్కటే. ఎవరు పెద్దో ఎవరు చిన్నో తెలియక పోయినా ఆ విషయాలు తెల్సుకోవాల్సిన కుతూహలం మా కెవ్వరికి లేదు ఎప్పుడో చిన్నపుడు చిట్టి నేను ఆడుకొనేవారం. ఆ రోజులు నాకసలు గుర్తేలేవు. అందరూ అనుకోవటమే విన్నాను. నల్లగా బొద్దుగా ఉండే చిట్టి నన్నెప్పుడు వెక్కిరించేదిట. యిద్దరమూ పోట్లాడుకునే వారమిట! అలాంటి రోజులలోనే మాకుటుంబాలు దూరమయ్యాయి. మన దేశానికి స్వాతంత్రం వచ్చిన కొత్తరోజు లవి! భారతీయులకు దేశం! పరదేశీయులకు బదులైయుండెడి భారతీయులు స్వేచ్ఛపొందారు. అది భారతీయులు చేసిన కృషి! అది భారతమాత బిడ్డల అఖండమైన విజయం!!

నిరుద్యోగ సమస్య పెరిగిపోతూంది. రెక్కల కష్టం మీద బ్రతికే కుటుంబాలు మాది! ఉద్యోగాన్వేషణలో స్థిరమైన విజయం సాధించి దూరమయ్యాయి మా రెండు కుటుంబాలు. ఎన్నో సంవత్సరాలను కాలం దాచివేస్తుంది. మా మధ్య రాకపోకలు లేవు. వ్యక్తులనుకూడ వూహించుకోలేని పరిస్థితి.

నా పదమూడవ యేట మళ్ళీ వారిని కల్సుకున్నాం. ఆ కుటుంబానికి నాకు అప్పటి సన్నిహితత్వంలేదు. ఎవరి

తోనూ పర్దాగా ఉండలేకపోయేవాడిని. ఎవరితో ఎలా ఉన్నా చిట్టితో మాత్రము భావంగా నుండే వాడినని గుర్తు. రోజు రెండు జడలు వేసుకునేది తను. ఒక్క జడ వేసుకుంటే ఎలాఉంటుందో ననుకునే. వాడిని ఎప్పటికి నా అభిప్రాయాలన్నీ నాలోనే దాచుకునే అలవాటు నాకు !!

కాల ప్రవాహంలో మరి రెండేళ్లు గడిచాయి. ఈ రెండేళ్లు మా కుటుంబాలకి పెద్ద కష్టాలని మిగిల్చి పోయాయి. యిటు నాన్నగారి ఆకస్మిక మరణం. అట్టు పెద్దవారైన చిట్టి తండ్రి మరణం_! నాచదువు డిగ్రీతోనే ఆగిపోయిందన్న బెంగ నాకేమాత్రములేదు. జీవితంలో స్థిరంగా ఎలా నిలదొక్కుకో గలనా అనే తపన అధికమైంది. దేశానికి స్వాతంత్రం వచ్చి ఎన్నో సంవత్సరాలైనా ఏఅభివృద్ధి సాధించలేని ప్రభుత్వంముందునవ్వుతూ నిల్చుంది నిరుద్యోగ సమస్య! B. E. లు, M. B. లు ఆధారాలు లేక గాలికి అల్లల్లాడుతున్నాయి. డిగ్రీలు మాత్రం నేమ్ ప్లేట్స్‌మీద అందంగా మెరుస్తున్నాయి! అటువంటి పరిస్థితుల్లో నా డిగ్రీకు వుధ్వాసం కావల్సి వచ్చింది!

దేశంలో ఎదిరించలేని అమాయకపు ప్రజలున్నారు. అందుకే యింకా న్యాయం ధర్మం మన దేశపు అంచులు పట్టి వేలాడుతున్నా యనిపించింది. కారణం నాకుద్యోగం దొరకటమే! జీవితంలో ఒకరకంగా స్థిరపడ్డాననే అన్పించింది. ఈనాడెంత కష్టపడి పనిచేసినా ఆతెచ్చిన డబ్బు సద్వినియోగ పడితేనే అందం ఆనందమూనూ.

ఎన్నో రోజుల తర్వాత మళ్ళీ చిట్టి గుర్తుకు వచ్చింది. తండ్రి లేని ఆడపిల్ల! డబ్బులేని మగాడికీ, మగ సాయం లేని ఆడదానికీ యీ సంఘం సానుభూతి చూపదు!! ఎంతో ప్రయత్నంమీద సంపాదించా నామె ఎడ్రసును. నా ఎదిగిన భావాలతో, గడిచిన అనుభావాలతో నా జీవితాన్ని గడిపే రోజుల మధ్య యిరికించి ఆమెకు లెటరు వ్రాసాను. వెంటనే ఆమెనుండి రిప్లై వచ్చింది. నిజంగా ఎంత సంబరపడ్డానో తెలియదు. నాలాంటి పరిస్థితిలో ఒక ఆడపిల్ల ఉండంటే ఎలా ఉందీ అన్పించింది. తనూ డిగ్రీ పూర్తిచేసి ఉద్యోగాన్వేషణలో ఉందిట. తండ్రి మిగిల్చిన ఆస్థి తరుగుతూంటే ఉద్యోగాన్వేషణలో సఫలీకృతం కాలేకపోతున్నానని ఆమె రాసింది. ఆమెవ్రాసిన ప్రతీ మాటలోను ఎంతో నిజముంది. ఎంతో అర్థముంది. ఆ భావాల వెనుక ఎంతో బాధవుంది. అనుభవం వుంది. ఆ వుత్తరం నిజంగా నన్ను కదిలించి వేసింది. ఆంధ్ర ప్రదేశపు అంచులుదాటి యిటు తెలుగు గడ్డకు, అటు బంధువులకు దూరమై ఎవరినుండి ఎటువంటి సానుభూతి పొందలేని చిట్టి వ్రాసిన వుత్తరానికి చలించిపోయింది.

'రామా! నువ్వెపుడు నాకు లెటర్సు వ్రామాలిసుమా? లేకుంటే ఉండలేను. ఒక్కొ వుత్తరంలోనే ఎంతో అభిమానం పెంచావు. జీవితాంతం ఈ అభిమాన్నానే వుండనీ?_

నీ ఆశయాలు ఫలితాలు నన్నెంతో కదిలించివేసాయి. నిజంగా నిన్ను మెచ్చుకోవాలి. జీవితంలో స్థిరత్వాన్ని సంపాదించుకున్నందుకు, అంటూ రాసింది. అంతటి అభిమానం నేను అంతక ముందు పొందలేదు. అందుకే నే నామెకు దగ్గరయ్యాను. నా Letter అందితేనే కాని తనకు ఆనందంలేదు. తను జవాబు రాస్తేనేగాని నాకు తృప్తిలేదు. ఎన్నో విషయాలు రాస్తుంది. ఎంతో బాగా రాస్తుంది పైగా నన్ను పొగిడేది_

'నీలో ఉండే సంస్కారం చాల గొప్పదివే రామా! నిన్నెలా వూహించుకోవాలో తెలియదు. మానసికంగా నువ్వు చాల ఎదిగావన్నది నీ వుత్తరాలవల్ల తెలుస్తూనే ఉంది. కాని నిన్ను చూడాలి! నిన్ను చూడాలనే కోరికతో నా మనసు, నాకళ్లు నన్ను తొందరచేస్తున్నాయి. వూపిరాడనీక ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. ఒక్కసారి రాకూడదూ?'_అని.

వెళ్లాలనిపించింది. నేనంటే అభిమానంగా చూసే చిట్టిని చూడాలి! నిండుగా చీరలుకట్టే నవయువతి చిట్టినీ చూడాలి! యూవన్నాని అందుకున్నది చిట్టి రూపు మనసులో యేవిధంగానూ యేర్పడలేదు. ఎప్పటికీ పదమూడేళ్ళ చిట్టి-అవే రెండు జడలతో నాలో నిల్చి ఉంది, ఆ పాత జ్ఞాపకాలు నాకు సంతృప్తి నివ్వటం లేదు.

అనుకోకుండా బయల్దేరి వెళ్లాను. రోజులు ప్రయాణం చేసి ఒకరాత్రి చేరాను వాళ్ళవూరు. ఇల్లు వెదుక్కుంటూ వెళ్తూంటే తనే కన్పించి పోల్చుకున్నట్లు ఆనందపడి 'రామా వచ్చాడంటూ లోనికి పరిగెత్తింది! చిట్టి ఎంతో ఎదిగింది మానసికంగా, శారీరకంగా కూడ! నా జ్ఞాపకాలపై వుంటే చిట్టి రూపుపై క్రొత్త ముద్ర పడింది

రామూ! ఎంతో మారిపోయావ్! ఈరోజు ఎంత సంతోషమైనదినమో!' అంది. నవ్వి తనను వింతగా పరికించాను. పువ్వుల చీర మధ్య చిట్టి అందంగా నవ్వుతూంది. అట్టే నలుపుగాదు. మాదిరిగాఉంది. సహజంగాఉంది. స్త్రీలో ఉండే ఆకర్షణంతా యీమెలోనే ఉందనిపించింది. నా పెట్టె లోపల పెట్టి స్నానానికి నీళ్ళిచ్చింది.

'నీ హృదయంలాగే నీ జుట్టుకూడ చాల యెదిగిందన్నాను. పొడవైన ఆమె శిరోజాలనుచూస్తూ_'

'పొగడ్తలు భట్రాజుల పనిట!' అంది తను నవ్వుతూ.

తనే నాకు స్వయంగా వడ్డించింది. వాళ్ళింట్లో అంతా నాపై ప్రశ్నల వర్షం కురిపించారు. అన్నిటికి సమాధానాలు చెప్పాను. నా రాకకు ఎంతో ఆశ్చర్యపోయారు వారు_

వేపచెట్టు కింద తనమంచం ప్రక్కగా నాకు మంచం వేసింది చిట్టి_పడుకుని ఆకాశంలో చంద్రుడి వంకచూస్తున్నాను. ఆకులు కదిలి చంద్రుడికి అడ్డంగా వస్తున్నాయి, వేప పూవులు గాలికి రాల్తున్నాయి,


'ఏం బాబు బాగున్నావా? అంతా క్షేమమేకదా!' అంటూ వచ్చారు దొడ్డమ్మగారు. చెప్పాను. వయసు ఆమెను కృంగదీస్తూంది. వృద్ధాప్యం ఆవరించింది. కళ్లు దిగులుగా ఉన్నాయి

కూతురిమీద తనకున్న ఆశలు ఆశయాలు అన్నీ చెప్పిందావిడ. కొడుకు లింకా చిన్నవాళ్లే. నా ముందు ముందు ఎంతోవృద్ధిలోనికి తీసుకురావాలని కోరిక!


చిట్టి చదువు నాకు గొప్ప సమస్యై కూర్చుంది. అంటుందావిడ! అటు పెళ్లికాని ఆడపిల్ల పైగా చదువుకున్నది. తన హోదాకి తక్కువైన వారిని చేసుకోలేదు. ఈ రోజుల్లో ఆడపిల్ల చదువుకూడ ఒక లోపమే!

పంపులు MAHENDRA మోటారులు

మీరు ఎక్కువ పంటలు పండించుటకు



మహేంద్ర



పంపులు, మరియు మోటారులను అమర్చండి.

*

"మహేంద్ర" ఎలెక్ట్రిక్ మోటారులు, మరియు సెంట్రిఫ్యూగల్ పంపులు, మోనో బ్లాక్స్, అన్ని సైజులలోనూ లభించును.

*

వివరములకు

MAHENDRA ENGINEERING WORKS,

6/433. P. N. PALAYAM ROAD, PULIYAKULAM, COIMBATORE-18.

స్కూళ్ళల్లో, కాలేజీల్లో అమ్మాయిల విషయాలు అందరికీ తెల్సినవే! అందుకే ప్రతీ మగాడు యిపుడు ఆడదానికి చదువుకాదు కావల్సింది సంస్కారమంటున్నాడు. అందం కాదు కావల్సింది గుణం అంటున్నాడు. ఎంత తరచి తరచి చూడకపోతే నేటి యువకులు ఆ నిర్ణయానికి వస్తారు? ఆడదానిలో సంస్కారం గుర్తించే గుణం పురుషుడికి కావాలి! అది లేనినాడు ఆ సంస్కారవతి పొందేది వేదనే!

ఆవిడ ఎన్నో చెప్పారు. వారి పట్ల సానుభూతితప్పితే చేయగల్గిన సాయమేది నాకు కన్పించలేదు. ఆమె వెళ్లిన పది నిముషాలకు చిట్టివచ్చి తన మంచంపై కూర్చునది. కాటుక కళ్లు వెన్నెల్లో స్పష్టంగా మెరుస్తున్నాయి! ఆమె ముఖంమీద ముంగురులలాగే పక్క మీద ఆకుల నీడలుకూడ అందంగా పడ్తున్నాయి.

'ఈ వెన్నెల్లో నీకీ తెల్ల బట్టలు చాల బాగున్నాయి' అంది తను. నేనలా వెల్లకిలా పడుకునే ఉన్నాను. తను కూర్చునేఉంది. ఏమనాలో తెలియక నవ్వేసాను.

'చిన్నప్పటి కంటే నీ వెంతో బాగున్నావు చిట్టీ' అన్నాను. తనూ నవ్వింది. తెల్లటిపళ్లు వెన్నెల్లో వింతగా మెరిసాయి!

'మా తమ్ముళ్లు హేళనచేస్తారు. నేను నల్లగా లావుగా ఉన్నానని మరి నువ్వేమో యిలా అంటున్నావు. అంది తను అమాయికంగా,

'తెల్లగా నాజూగ్గా ఉంటే సరా? అందంగా ఉంటే సరా? కళవుండొద్దూ-అది గ్రహించే శక్తి ఏ క్కొందరికో! ఆకళ నీలో చూసాను...' అన్నాను-

చిట్టి తలొంచుకుంది. చల్లని గాలి హాయిగా వీచింది, ప్రయాణపు బడలిక నన్నావరించింది. రెప్పలు బరువెక్కాయి.

'ఆడదానికి అందం ముఖ్యమంటావా రామూ!' చిట్టి ప్రశ్నించింది.

నవ్వి లేచి కూర్చుని దిండుకానుకున్నాను.

'ఎందుకొచ్చింది నీకీ ప్రశ్న?' చిట్టి మాట్లాడలేదు,

ధనంలేని ఆడదానికి అందంకూడ లేకుంటే సంఘం చిన్న చూపు చూస్తుందని ఆమె అభిప్రాయం కాబోలు! చిట్టి ఒకమాదిరి నలుపె, నాజూకుగాకూడ ఉండదు, కానీ ఆమెకేం లోపం? కాటుకకళ్లు. పెద్దజడ. అన్నిటికి మించిన మంచి మనసు. ఎవరో అదృష్టవంతులు తప్ప చిట్టిని పొందలేరనిపించింది.

కాలేజీ విషయాల గురించీ! ఆడపిల్లల ప్రవర్తన గురించి ఎన్నో చెప్పినది. ప్రతీ విషయానికి నా అభిప్రాయం అడిగేది. చిట్టి యింకా యేదో చెప్తుండగానే నేను నిద్రాదేవి ఒడిలోకి ఒరిగిపోయాను,

పక్షుల వింత ధ్వనితో తెలివివచ్చి చూసేసరికి నేనొక్కడినే పడుకునివున్నాను. ఎవరి పనుల్లో వారున్నారు. నన్ను చూపి చిట్టి వచ్చి నీళ్లు అవీ సిధ్దంచేసింది. అప్పటికే ఆమె స్నానంచేసి జడేసుకుంటూంది కాఫీ ఎంతో బాగాచేయగలదు తను. నే తల దువ్వుకున్నంతసేపు నా వెనకనే నిలబడి వింతగా చూసి నవ్వుకునేది!' ఎంత శ్రద్ధ? ఆ జుట్టుపైని! అందుకే అంత బాగుంది నీ క్రాపు అనేది...' మరి నీ జడకూడ ఎంత బావుందో పొడవుగా అనే వాడిని. రోజుకో స్వీట్ చేసిపెట్టేది. మొఖం మొత్తినా, తను తనచేత్తో నోటి కందిస్తే అభ్యంతరంపెట్టాలనిపించేదికాదు. రోజు సాయంకాలం అరగంట షికారు. భోజనం తర్వాత తెల్లవారుజాము వరకు మాట్లాడుకొనేవారిమి! ఎప్పుడు తనకంటె ముందు నేనే నిద్రపోయే వాడిని!

రెండురోజులు గడిచే సరికి చాల దగ్గరయ్యాము. దాచుకున్న విషయాలంటూ యిద్దరిలో ఏమీ మిగలలేదు. అంత అభిమానం చూరవ యేర్పడ్డాయి ఒకరిపైని యింకొకరికి!

'నీయంతమంచి సోదరుడుండడం నా అదృష్టం' అంది ఒకసారి తను. 'పోదూ నీగొప్పా నువ్వూనూ' అన్నాను సరదాగా. నిజానికామాట ఆమె హృదయాల్లోంచే వచ్చిందని తెల్సు.

'అంతమంచి సోదరి ఉండడం నాకుమాత్రం అదృష్టం కాదు'

నే వెళ్ళిపోతానంటే తనెంతోబాధపడింది. నన్నింకా వుండిపొమ్మని బలవంతం పెట్టింది. కాని నా వుద్యోగపరిస్థితులను ఆలోచించి నా ప్రయాణానికి అభ్యంతరం పెట్టలేదు. ఆమెతో అలా ఎన్నేళ్ళయినా గడిపేయాలనిపించింది ఆ క్షణాన!

నేవున్న కొద్దిరోజులు నా వెనకనే వుండి నా పనులన్నీ తనే చేసేది. మాయని నా షర్టుని వుతుకుతాననే[illegible] 'ఒద్దమ్మా! నీ కెందుకాశ్రమ!' అదోలా చూసేది. కాఫీ

మంచి నీళ్ళుకూడ నోటివరకూ తనే అందించేది. అంతటి అభిమానాన్ని పొందే అర్హత నాలో లేదేమోననిపించేది!

నే వచ్చేరోజు గేటువరకు వచ్చింది కన్నీళ్ళు నిండు కున్న కళ్ళతో. తడిసిన కళ్ళలో ఆనందం బాధ మిళ మితమై కన్పించాయి. 'బాధపడకమ్మా! మళ్ళీ త్వరలోనే వస్తాగా!' అన్నాను. ఆమె కళ్లు తుడుచుకుంది.

'ఏది? ఒక్కసారి నవ్వు! కొన్నియేళ్లు ఆనవ్వు నాలో నిల్చిపోయేలా...ఏది! ఒక్కసారి! అన్నాను-.

ఆమె నవ్వింది తృప్తిగా, ఆనందంగా.

నాకోసం, నా సంతోషంకోసం.

నన్ను అభిమానించే చిట్టి, నాకు ప్రాణాతిప్రాణమైన చిట్టి ఆనందంగా నవ్వింది. బాధను లోలోనే మింగింది.

ఇల్లుచేరిన వెంటనే ఆమెకు ఉత్తరం వ్రాసాను. నా ప్రయాణాన్ని గురించి నాలు రోజులలోనే తన నుండి letter వచ్చింది. చిట్టి ఎంతో బాగా రాయగలదు.

నీ letter కోసం ప్రతీ రోజు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నాను. నీవు వెళ్లిన దగ్గరనుండి ఏదో దిగులు, ఏదో వెలితి నన్నావరించింది. మనం గడిపిన ప్రతీక్షణం కళ్ళముందు నిలిచి ఆనందించేదాన్ని, వెంటనే నీవు లేని కొరత నన్ను బాధతో నిండేసేవి! నీ కలయిక నాకెంతో ఆనందాన్నిచ్చిందంటే నమ్మవు. నీ వుత్తరాల్ని చూసి నే వూహించిన దానికంటె ఎన్నో రెట్లు గొప్పవాడవు నీవు. చదువు, సంస్కారము, అందము మిళమితమైన నాస్వంత సోదరుడిని ఇన్నాళ్ళవారకూ గుర్తించ లేనందుకు...... యిప్పటికైన గుర్తించి కల్సుకున్నందుకు సంతోషము నన్ను, కలవరపరుస్తున్నాయి.

నీవు వెళ్లిన నాటినుండి Sweets చెయ్యటం మానేసానని యింట్లో అంతా ఒకటేగోల! నీ వున్నటి రుచి, సంతోషము ఎలావస్తాయి చెప్పు? రోజూ నీ కెన్నో చెప్పాలనుకుంటాను. ఎన్ని చెప్పినా ఇంకాయేవో, మిగిలి పోయేఉన్నాయి. అవన్నీ చెప్పేందుకు ఎన్నో సంవత్సరాలు కావాలి. ఏమైన నీతో అట్టే గడిపే అదృష్టం నాకులేదు. ప్రతీరోజూ నీవే కలలోకి వస్తావు. ఏ అర్ధ రాత్రో నిద్ర పడుతుంది. కలనుండి మెలకువ రాగానే కళ్లు తెరచి కలఅని తెలియగానే బాధ కలుగుతుంది. ఎలా తీరుతుందీ బాధ? నీ దగ్గరకే వచ్చేయాలని వుంది. అటేదైనా వుద్యోగముంటే చూడు తప్పక వస్తాను'

అంటూ రాసింది తను. ఆ వుత్తరం చదివి కరిగిపోయాను. జీవితానికి అలాంటి స్నేహం, అలాంటి అభిమానం, అలాంటి బంధుత్వం, అలాంటి వుత్తరం ఒకటి చాలనిపించింది.

ఆ తర్వాత ఎన్నో వుత్తరాలు నడిచాయి మామధ్య. నా అన్వేషణంతా ఆమె వుద్యోగం కొరకే. చిట్టికి వుద్యోగం సంపాదించడమే నా ధ్యేయంగా పెట్టుకున్నాను.

నా చివరి వుత్తరానికి రెండు నెలలైనా జవాబురానందుకు చాల ఆశ్చర్యపోయాను. పరిస్థితుల చేతిలో మానవుడు కీలు బొమ్మ. కీలు చూసుకుని తను రాస్తుందని ఊహకున్నాను.

అకస్మాత్తుగా యీ రోజు ఆమె పెళ్లి శుభ లేఖ. ఆశ్చర్యపోకుండా ఎలా ఉండగలను? ఇంత తక్కువ వ్యవధిలో ఎలా తనను కలిసేది. నా బాధంతాను నాకు ముందుగా తెలియపర్చనందుకు గాను, ఆ పెళ్లికి వెళ్లే అవకాశంలేదనే, ఒక్క రోజులో అంతదూరం వెళ్లడం అసంభవం నా చిన్నారి చిట్టిని దూరం చేసుకుంటున్నట్లనిపించింది. నాకింకెక్కడ నా అభిమానం? యింకెలా వస్తుందా ఆప్యాయత?? శుభ వార్త అయినా వ్యధ చెందాను.!

-అప్రయత్నంగా శుభ కాంక్షలు పంపాను.!!

మా మధ్య ఉండే అభిమానానికి, ఆప్యాయతకు నిదర్శనంగా-!

మా హృదయపూర్వకమైన
దీపావళి అభినందనలు !!

